

2లో

## బాధ్యతలు స్వీకరించిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

జూన్ : 27 గురువారం సంపుటి : 28 సంచిక : 154

# విద్యార్థులు.. యువత మాదక ద్రవ్యాలు దరి చేరకుండా స్మార్ట్ గా వ్యవరించాలి

### - ఎస్ ఈ బి అసిస్టెంట్ సూపరింటెండెంట్ డి ఎస్ దుర్గా ప్రసాద్



అగ్ని న్యూస్,మార్కాపురం: విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలు దరి చేరకుండా స్మార్ట్ గా వ్యవహరించాలని ఎస్ ఈ బి అసిస్టెంట్ సూపరింటెండెంట్ డి ఎస్ దుర్గా ప్రసాద్ తెలిపారు.బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో మార్కాపురం లోని గౌతమి హై స్కూలు, జూనియర్ కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, చట్ట పరమైన చర్యలు, శిక్షలు, డ్రగ్స్ వ్యసనం నుంచి ఎలా బయటపడాలి,డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థులు పాత్ర తదితర అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మార్కాపురం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అసిస్టెంట్ సూపరింటెండెంట్ డి ఎస్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ కొందరు గమ్మత్తును ఆస్వాదించేందుకు, మరికొందరు మానసిక ఒత్తిడి, సమస్యలు వలన, విద్యార్థులు, యువత కొత్త పరిచయాలు ద్వారా చెడు వ్యసనాలతో డ్రగ్స్ సేవించడం మొదలు పెడతారని, తుదకు వాటికి బానిసలై దొంగతనాలు,చైన్ స్నాచింగ్ ఇతర నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు.డ్రగ్స్ వాడకం వలన ఆరోగ్యపరంగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని తెలియజేశారు. డ్రగ్స్ వాడకం వలన శరీరంలో నేరుగా మెదడు, కేంద్ర నాడీ వ్యవస్థపై ఎక్కువ ప్రభావం ఉంటుందని, క్రమేపి ఇతర వ్యవస్థలపైనా దారుణమైన దుష్ప్రభావాలు ఏర్పడి రోగనిరోధక వ్యవస్థ, జీర్ణవ్యవస్థ పనితీరు దెబ్బతిని, శరీరం శుష్కించి పోతుందని, లివర్, ఊపిరితిత్తుల పనితీరు మందగించి, రక్తనాళాలు కుచించుకుని గుండె అకస్మాత్తుగా ఆగిపోయే పరిస్థితి తలెత్తుతుందని, మెదడు, నరాలు దెబ్బతిని పక్షవాతం వస్తుందని, చివరకు బ్రతికున్న జీవచ్ఛవంలా మారిపోతారని తెలిపారు.గంజాయిహెరాయిన్, కొకైన్ లాంటి డ్రగ్స్ రవాణా చేసినా, అమ్మినా, సేవించినా, వాటిని కలిగి ఉన్నా ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని,ఒకసారి డ్రగ్ కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదయ్యి భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని, పాస్ పోర్ట్, వీసాల వంటివి రావని, సమాజంలో గౌరవం కోల్పోతారని అన్నారు.డ్రగ్స్ వలన వాటిని అమ్మిన వ్యాపారులకు మాత్రమే లాభమని, సేవించిన వారికి తీవ్ర నష్టమని, కావున ఎట్టిపరిస్థితుల్లో డ్రగ్స్ వాడటం అలవాటు చేయరాదని సూచించారు. యువత ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని బంగారు జీవితాన్ని నిర్మించుకోవాలని సూచించారు. ఎవరైనా డ్రగ్ అడిక్షన్ నుండి బయట పడాలంటే వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం, డి-అడిక్షన్ సెంటర్లో కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేయటం వంటివి చేస్తామని తెలిపారు.మాదక ద్రవ్యాలు రవాణా చేసిన, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామనిమార్కాపురం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ హెచ్చరించారు.ఎవరైనా గంజాయి

2లో

## బస్సు వెనుక
## 50 అడుగుల దూరం పాటించాలని ఊరకే రాయరు..!







అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం డిపోకి చెందిన ఏపీఎస్ఆర్టీసి బస్సు ఒంగోలు వెళ్తున్న క్రమంలో చీమకుర్తి దాటిన తర్వాత..చీమలమర్రి సమీపంలో ముందు ఒక బస్సు వెళ్తుంది.. వెనుక మార్కాపురం డిపో బస్సు వెళ్తుంది.సడన్ గా ముందు బస్సు బ్రేక్ వేశాడు డ్రైవర్. దీంతో మార్కాపురం డిపో బస్సు డ్రైవర్ సడెన్ గా బ్రేక్ కొట్టాడు. వెంటనే వెనుక ఉన్న ఓ కారు బస్సు వెనుక వైపు ఢీ కొట్టాడు. దీంతో కారు ముందు భాగం నుజ్జునుజ్జుఅయింది. బస్సు వెనుక వైపు స్వల్ప డామేజ్ అయింది.కారు డామేజ్ అయిన వ్యక్తి తప్పు బస్సు వాళ్ళది అంటాడు.. బస్సు డ్రైవర్ ముందు వెళ్తున్న బస్సు సడెన్ బ్రేక్ వేస్తే నేనేమి చేయాలి అంటాడు.అందుకే డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్త వహించాలి.

## బదిలీపై వెళ్తున్న కలెక్టర్ దినేష్ కుమార్ కు సన్మానం



అగ్ని న్యూస్,ఒంగోలు: బదిలీ పై వెళ్తున్న జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ను గురువారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పుష్ప

2లో

## బాధ్యతలు స్వీకరించిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,అమరావతి: రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గ్రామ వాలంటీర్లు, సచివాల యాల శాఖ మంత్రిగా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సచివాలయంలో బుధ వారం ఉదయం మంత్రి గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కందుకూ రు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి లు మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.మంత్రిగా రాష్ట్ర ప్రజలకు న్యాయ ం చేయాలని ఆకాంక్షించారు.

## విద్యార్థులు.. యువత మాదక ద్రవ్యాలు దరి చేరకుండా స్మార్ట్ గా వ్యవరించాలి

మొదటి పేజి తరువాయి

మాదకద్రవ్యాలు ఉన్నట్లు సమాచారం పోలీసులకు అందిస్తే వారికి తగిన నగదు బహుమతి ఇవ్వబడుతుందని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచ డం జరుగుతుందని ఏ ఈ ఎస్ తెలియజేశారు.సదరు కాలేజీ నుండి మార్కెట్ యా ర్డ్ వరకు ర్యాలీ నిర్వహించి తదుపరి విద్యార్థుల తో మానవ హారం ఏర్పాటు చేయి ంచి మత్తు పదార్థాలకు వ్యతిరేకం గా ప్రతిజ్ఞ చేయించ డం జరిగింది. ఈ కార్యక్ర మంలో మార్కాపురం ఎస్ ఈ బి ఎస్ ఈ బి ఇన్స్పెక్టర్ కే. శ్రీనివాసరావు, ఎస్సై యం వి గోపాలకృష్ణ , గౌతమి కాలేజీ ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు భారీ సం ఖ్య లో పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న కలెక్టర్ దినేష్ కుమార్ కు సన్మానం

మొదటి పేజి తరువాయి

గుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. కలెక్టరేట్ కార్యాలయం సిబ్బంది తో పా టు జిల్లాలోని పలువురు నాయకులు, అధికారులు కలెక్టర్ దినేష్ కుమార్ ను సత్క రించి వీడ్కోలు పలికారు.

పంతులు మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర,
మార్కాపురం

## పాతాళ నాగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపం

- భక్తులను దోపిడీ చేస్తున్నా పట్టించుకోని అధికారులు



అగ్ని న్యూస్,గిద్దలూరు: పాతాళ నాగేశ్వర స్వామి దేవస్థానంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించడంతో కా ర్యనిర్వహణ అధికారి కార్యాలయం వద్ద అతికించిన గ్రానైట్ రాళ్లు నాణ్యతా లోపంతో ఊడి పడుతున్నాయి. దేవస్థాన గత పాలకవర్గం దాతల నుంచి వారే స్వయంగా నిధులు సేకరించి రసీదులు అందజేశారు. అప్పటి ఆలయ ఉన్నతాధి కారి దాతల నుంచి రసీదులు ఇవ్వడానికి మీరెవరంటూ ప్రశ్నించడంతో వైకాపా నాయకుల అండదండలతో ఆ అధికా రిని బదిలీ చేయించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దేవస్థానంలో అభిషేక పూజల టికెట్ ధర భారీగా పెంచడంతో సామాన్య భక్తులకు అభిషేక పూజలు దూరమయ్యాయి. వివిధ పూజల పేరుతో ఆలయంలో భక్తులను దోపిడి చేస్తున్నా అధికారులు పట్టించుకోలేదని వినికిడి. గత వైకాపా నాయకుల అండదండలతో గిద్దలూరు గ్రూప్ దేవస్థానాల ఈవోకు కందుకూరు ఇన్స్పెక్టర్ సత్యనారాయణ గిద్దలూరు పాతాళ నాగేశ్వర స్వామి బాధ్యతలు అప్పజెప్పలేదు. గతంలో దేవస్థా న అభివృద్ధి పేరుతో వ్యాపారులను, అధికారులను, పలు విద్యాసంస్థల యజమానులను వైకాపా నాయకులు బెదిరించి చందాలు వేయించినట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఆలయ అభివృద్ధి కోసం దాతల నుంచి కోట్లు వసూలు చేసి నా అభివృద్ధి పనులు నేటికి అసంపూర్తిగానే ఉండిపోయాయి.

## ఎమర్జెన్సీలో జైలుకు వెళ్లిన బాదం శేఖర్ కు సన్మానం



అగ్ని న్యూస్,మార్కాపురం: భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు ఎమర్జెన్సీ కాలంలో జైలు శిక్ష అనుభవించిన బీజే పీ నాయకులను ఘనంగా సత్కరించారు. 1975 జూన్ 25 న ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యా న్ని తుంగలో తొక్కిన సందర్భంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పనిచేసిన జాతీయవాది బాదం శేఖర్ ను కలిసి బుధవారం సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపి సెట్టి ఉదయ్ శంకర్, సీనియర్ నాయకులు బాదం శేఖర్ జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ ఆర్ కాసులు, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,పట్టణ ఉపాధ్యక్షులు ఎం రమణ పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## హై వోల్టేజ్ తో కాలిపోయిన గృహోపకరణాలు



అగ్ని న్యూస్,రాచర్ల:మండల కేంద్రంలోని బీసీ కాలని చివరి బజార్ లో మధ్యాహ్నం 1గం. 40 నిమిషాల సమయంలో విధ్యుత్ హై వోల్టేజ్ తో గృహంలోని ఫ్రిడ్జ్ లు, ఫ్యాన్ లు, కూలర్ లు ఇన్వర్టర్ లు కాలిపోయాయి.విషయం తెలుసుకున్న లైన్మెన్ రామ లింగాయ్య హుటా హుటిన విధ్యుత్ సరఫరా నిలిపివేశారు. విద్యుత్ హై వోల్టేజ్ రావడంతో ఎక్కువ శాతం వేల్పుల గోపాల్ గృహంలోని ఫ్రిడ్జ్, గృహోపకరణాలు కాలి బొగ్గు అయ్యాయి. ఈ విషయం పలు అధికారులకు తెలుపడంతో అక్కడికి విలేజ్ రెవిన్యూ అధికారి శివయ్య, పోలీస్ అధికారులు ఏయస్ఐ అధిశేషు, విధ్యుత్ శాఖ ఏఈ, ఏడిఇ అక్కడికి చేరుకొని కాలిపోయిన పలు గృహోపకరణాలు పరిశీలించారు.

## విలేజి క్లినిక్, రైతు భరోసా కేంద్రాలను సందర్శించిన బిజెపి నాయకులు



అగ్ని న్యూస్,కొనకనమిట్ల: మండలంలోని సిద్దవరం గ్రామంలో గల సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ లను మార్కాపురం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్‌పివి కృష్ణారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాలలో గల సమస్యలను సంబంధిత అధికారులు ఆయన దృష్టికి తీసుకురాగా సచివాలయం రైతు భరోసా కేంద్రం విలేజ్ క్లినిక్ లో గల తాగునీటికి, వాడుకునే నీటికి గల సమస్యలను వెనువెంటనే తీరే విధంగా కృషి చేస్తానని కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన పాఠశాల చైర్మన్ షేక్ ఖాసింపిరా



అగ్ని న్యూస్,కంభం: పట్టణంలోని నాయక్ వీధి లో ఉన్న మండల పరిషత్ ఉర్దూ పాఠశాల (ఎన్ ఎస్ ) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ షేక్ ఖాసింపిరా బుధవారం విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను, స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. పాఠశాల చైర్మన్ ఖాసింపిరా మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకొని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రుక్సానా, ప్రధానోపాధ్యాయురాలు సాహెరా బేగం, రహమతునిసా బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొమరోలు మండల వి ఆర్ ఎ ల నూతన కమిటీ ఎన్నిక



అగ్ని న్యూస్, కొమరోలు:మండలంలో వీ ఆర్ ఎ ల నూతన కమిటీని ప్రకాశం జిల్లా వీఆర్ఎ ల సంఘం జిల్లా అధ్యక్షులు ఓర్సు ఆంజనేయులు అధ్యక్షతన ఎన్నుకున్నారు. అదేవిధంగా వీఆర్ఏల సమస్యల గురించి జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో చర్చించుకున్నారు. అదేవిధంగా కొమరోలు మండలంలో మండల నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ మండల అధ్యక్షులుగా పుట్ట వీరాంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల ఉపాధ్యక్షులుగా జాజం రాజేశ్వరి, సయ్యద్ హబీబా లను సెక్రెటరీ గా, అంచల విజయబాబు ను ట్రెజరర్ గా, బందెల ఆంతోని ని భోగరాజు భారతి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ తరపున వీరికి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా మండల అధ్యక్షుడు పుట్ట వీరాంజనేయులు మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యలను ఎప్పటికప్పుడు జిల్లా కమిటీ దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# ప్రభుత్వ ఉపాధ్యాయుడు సస్పెన్షన్

అగ్నిన్యూస్, అర్ధవీడు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఒకేషనల్ ఉపాధ్యాయుడు పుచ్చకాయల.వెంకట రమణారెడ్డిని సస్పెన్షన్ చేసినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ సత్తార్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి వారి ఉత్తర్వుల మేరకు  జూన్ 6 నుండి సస్పెన్షన్ ఉత్తర్వులు అమలైనట్లు ఆయన తెలిపారు.

# క్షణికావేశంలో చేసే తప్పిదాలే నేరాలు

## - ప్రతి ఒక్కరూ జాగరూకతతో మెలగాలి




అగ్ని న్యూస్,గిద్దలూరు:క్షణికావేశంలో చేసే తప్పిదాలే నేరాలు అవుతాయని,కావున ప్రతి ఒక్కరూ జాగరుకతతో మెలగాలని జూనియర్ సివిల్ జడ్జి ఏ ఓంకార్ తెలిపారుఅంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణ వ్యతిరేఖ దినోత్సవంసందర్భంగా గిద్దలూరు సబ్ జైలులో మండల న్యాయ సేవాధికార సంస్థ,గిద్దలూరువారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్    మాట్లాడుతూ ఏ రకమైన మత్తు పదార్థాలను సేవించడం వలన ప్రజలు వారి శరీరముపై, ఆలోచన శక్తిపై పట్టు కోల్పోయి విచక్షణా రహితముగా ప్రవర్తించడమే కాకుండా, ఏమి చేస్తున్నామో తెలియని స్థితికి, నేరాలకు పాల్పడటం జరుగుతుందని,కావున వీటిని అరికట్టాలని అరికట్టాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. సంఘ విద్రోహ శక్తులు ఈ మాదకద్రవ్యాల అక్రమ రవాణ కై,డబ్బు ఆశ చూపి,ప్రలోభ పెట్టి, మనుషులను వశం చేసుకొని,చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు చేస్తుంటారని, కావున ఎవ్వరూ ఈ రకమైన కార్యక్రమాలకు ఒప్పుకోవద్దని హితవు పలికారు. ఆర్థిక స్తోమత లేని వారికి వారి కేసులను వాదించటానికి ఉచిత న్యాయవాదిని మండల న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పొందవచ్చునని తెలియజేశారు.సబ్ జైలును, అందులోని వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. సందర్శన సమయంలో 12 మంది విచారణ ఖైదీలు ఉన్నారు . ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎం. పిచ్చయ్య యాదవ్ ,సబ్ జైల్ సూపర్డెంట్ లింగారెడ్డి, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు మరియు ఇతర జైలు సిబ్బంది పాల్గొన్నారు.


# అంగ రంగ వైభవంగా తిరుమలనాథస్వామి బ్రహ్మోత్సవాలు





అగ్ని న్యూస్, పెద్దారవీడు:మండలంలో చట్లమిట్ల పంచాయతీ రాజంపల్లి గ్రామం సమీపంలో వెలిసిన కలియుగపుణ్యక్షేత్రమైన గొడ్రాలికొండ తిరుమలనాథస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈవో చెన్నకేశవరెడ్డి, అర్చకులు కాశావజ్జల భవానీప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత తిరుమలనాథస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.అర్చకులు కాశావజ్జల భవానీప్రసాద్ స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు, అర్చనలు, కుంకుమార్చన, మంగళ హారతి, ప్రసాద వితరణ, తదితర పూజలు నిర్వహించిన అనంతరం పట్టువస్త్రాలు, బంగారు అభరణాలు, పూలమాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. విష్ణుమూర్తి అవతారంలో తిరుమల నాథస్వామి భక్తులకుదర్శనమిచ్చారు. ఉత్సవ విగ్రహాలు స్వామి, అమ్మవార్లను అలంకరించి స్వామి వారిని భాజ, భజంత్రీలతో ఊరేగింపు చేశారు. భక్తులు స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.బ్రహ్మోత్సవాల్లో భాగం గా తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పోటీలు హొరాహొరీగా సాగాయి.మొదటి బహుమతి రూ.50 వేలు కుందూరు వెంకటరెడ్డి, మల్లికార్జునరెడ్డి, రెండో బహుమతి రూ.30 వేలు వెన్నా శ్రీధర్ రెడ్డి,మూడో బహుమతి రూ. 20 వేలు జిల్లెల అంకిరెడ్డి గంగిరెడ్డి మల్లికార్జునరెడ్డి, నాల్గవ బహుమతి రూ.15 వేలు దుగ్గెంపుడి మల్లారెడ్డి,ఐదో బహుమతి రూ.10 వేలు వెన్నా పెద్దమల్లారెడ్డిలు గెలుపొందిన వారికి అందజేశారు. పోటీలో పాల్గొన్న ఎద్దల యజమానులకు శాలువా, పూలమాలతో కమిటీ భ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యారు.న్యాయనిర్ణేతలు వెన్నా బోడి రెడ్డి, డి.వెంకటేశ్వర రెడ్డి, టి.సుధాకరరెడ్డి. బి. వెంకటేశ్వరరెడ్డి, జి. సత్య నారాయణ రెడ్డి, యాంకర్ వల్లెలు వెంకటరామిరెడ్డి వ్యవహరించారు.ఎడ్ల పోటీల విజేతలుగా మొదటి బహుమతి ఐ టి ఎస్ ఆర్ డెవలపర్స్ సాయి సిరి కన్స్ట్రక్షన్స్ గ్రామం పెద్దకాకాని ) గుంటూరు (జిల్లా),  2 రెండవ బహుమతి (శ్రీ నరసింహ స్వామి అశ్వలంగా కుందురు.రాయిపాల్ రెడ్డి గుంపడుమ్మ 432000, 3 మూడవ బహుమతి ఇది జమలపురీ సాయి సిరిక నక్షన్ 1642, నాలుగవ బహుమతి జసెస్ అశస్థులతో కటికల జప్యంతో కలమాతలు 1614, ఐదవ బహుమతి (శ్రీ మణ) పెద్దరము (3) ప్రకాశం జిల్లా శ్రీనెమలిగుండ్ల  రంగస్వామి గెలుచుకున్నారు

# ఇంటర్ అడ్వాన్స్  సప్లిమెంటరీ ఫలితాల్లో సాధన విద్యార్థుల ప్రభంజనం




అగ్ని న్యూస్, మార్కాపురం: బుధవారం విడుదల అయిన  ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ ఫలితాలలో శ్రీ సాధన కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపాల్ టి.కృష్ణారెడ్డి తెలిపారు.ఎంపీసీ విభాగంలో సిహెచ్ యశశ్రీ 470 కి 466 మార్కులతో స్టేట్ రెండో ర్యాంకు సాధించగా, బి.గోవర్షిని 465, షేక్ హుస్సేన్ 464, కే మల్లేశ్వరి 464, కే నాగలక్ష్మి 463, పి అశోక్ రెడ్డి 462 మార్కులు సాధించాలని తెలిపారు. అలాగే బైపిసి విభాగంలో పి నవ్య శ్రీ 440 కి 432, ఎస్ ప్రేమ్ శ్రీరెడ్డి 428, కే చైతన్య 42 8 సిహెచ్ లోకేష్ 420 మార్కులు సాధించారన్నారు. ఎం ఈ సి విభాగంలో స్టేట్ రెండవ ర్యాంకు సాధించిన ఏ నాగసాయి 500 కు 492 మార్కులు సాధించగా సిఇసి విభాగంలో జి హరిచంద్ర 500 కి 479, భావనా రెడ్డి 500 కు 477 మార్కులతో సత్తా చాటారన్నారు. మార్కులు సాధించిన విద్యార్థులకు విద్యార్థులను శ్రీ సాధన కాలేజ్ డైరెక్టర్లు వీఆర్కే ప్రసాద్, డి రాజగోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, జి లావణ్య రమేష్ బాబు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎల్ శ్రీనివాసులు సన్మానించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే  only soft copy

# ప్రజాకాంక్ష మేరకు కూటమి ప్రభుత్వం పని చేస్తుంది

## - మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి



అగ్ని న్యూస్,అమరావతి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి ప్రజలు ఆశించిన మేరకు చేస్తుందని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు.రాష్ట్ర సచివాలయం మూడవ భవనం మొదటి అంతస్థులో కుటుంబ సభ్యులతో పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సాంఘిక సంక్షేమ, వికలాంగులు, వయో వృద్ధుల సంక్షేమ, గ్రామ సచివాలయ, వాలంటీర్ల శాఖ మంత్రిగా బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. తనపై నమ్మకంతో ముఖ్యమంత్రి అప్పగించిన ప్రజా సంక్షేమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని మంత్రి తెలిపారు.ప్రకాశం జిల్లా శింగరాయకొండలో ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయల సంస్థ ఆధర్యంలో నడపబడుచున్న డా. బి.ఆర్. అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఆర్ట్స్ గ్రూప్ సి.ఈ.సి (80 సీట్స్) తోపాటు ఎం.పి.సి 40 సీట్స్, బైపీసి 40 సీట్స్ అదనంగా మంజూరు చేస్తూ, పైలట్ ప్రాజెక్ట్ క్రింద బాపట్ల జిల్లా నాగులపాలెం బాలికల గురుకుల విద్యాలయంలో పాఠశాల కు సరఫరా చేయబడిన కూరగాయలు, పండ్లు, గ్రుడ్లు మొదలగు సామగ్రి తాజాగా విద్యార్థులకు అందించేందుకు అనువుగా కోల్డ్ స్టోరేజ్ యూనిట్ ను మంజూరు చేస్తూ, అదేవిధంగా విద్యార్థులకు వేడి నీటిని అందించేందుకు పాఠశాలలో సోలార్ వాటర్ హీటర్ సౌకర్యం కూడా కల్పిస్తూ మూడు ఫైల్స్ పై మంత్రి సంతకాలు చేశారు. ఈ రెండు పైలట్ ప్రాజెక్టుల ఫలితాల ఆధారంగా రాష్ట్రమంతా వీటిని విస్తరింప చేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

షెడ్యూలు తెగలకు చెందిన విద్యార్థులకు ఫీజులు మంజూరు చేయడంలో సాంఘిక సంక్షేమ శాఖ నోడల్ శాఖగా పని చేస్తుందని ఆగిపోయిన ఫీజు బకాయిలను చెల్లించడానికి బడ్జెట్ మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని మంత్రి అన్నారు. 2023-24 సంవత్సానికి వివిధ పథకాలు ద్వారా ఉన్న బకాయిలను విలేకరులకు మంత్రి వివరించారు.పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ల పథకం క్రింద మొత్తం రూ. 2,505.56 కోట్లు ఉండగా ఎస్.సి విద్యార్థులకు రూ. 131.82 కోట్లుబీ వసతి నిర్వహణ రుసుము క్రింద బకాయిలు మొత్తం రూ. 895 కోట్లు ఉండగా ఎస్.సి విద్యార్థులకు రూ. 90.00 కోట్లుబీ హాస్టల్ బిల్స్ మొత్తం రూ. 20.71 కోట్లుబీ పి.ఎం.ఈ.జి.వై పథకం క్రింద రూ. 62.30 కోట్లుబీ ఎన్.టి.ఆర్. విద్యోన్నతి పథకం క్రింద మొత్తం రూ. 1.99 కోట్లుబీ అంబేడ్కర్ విదేశీ విద్యా పథకం క్రింద రూ. 5.69 కోట్లుబీ బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం క్రింద రూ. 60.10 కోట్లుబీ ఎస్సీ.ఎస్టీస్ చట్టం మానిటరీ రిలీఫ్ , కులాంతర వివాహాల (ఎస్సీస్) కొరకు మొత్తం రూ. 21.87 కోట్లు స్థూలంగా అన్ని పథకములకు విడుదల కావలసిన మొత్తం రూ. 3,573.22 కోట్లు అని, ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల సొసైటీకి చెందిన బిల్లులు 2019-24 వరకు మొత్తం రూ. 243.34 కోట్లు ఉన్నాయని మంత్రి వివరించారు.సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా షెడ్యూల్డ్ కులాల సమగ్ర అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని వికలాంగులకు ప్రత్యేక పాఠశాలలు, హాస్టళ్లు, స్కాలర్షిప్‌లు మంజూరు చేయడమే కాకుండా, వారికి జీవనోపాధి కల్పించేందుకు ప్రణాళికలు తయారు చేస్తామని వయో వృద్ధుల సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, గ్రామ వార్డు, సచివాలయాల ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి కె. హర్ష వర్ధన్, ఇతర అధికారులు,ఉద్యోగులు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలతో అభినందనలు తెలియజేశారు.





## పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్ట్

అగ్ని న్యూస్, నరసరావుపేట: మాచర్ల మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత పిన్నెల్లిరామకృష్ణా రెడ్డిని పల్నాడు జిల్లా పోలీసులు అరెస్ట్‌చేశారు. నర్సరావుపేట ఎస్పీ కార్యాలయానికి ఆయనను తరలించారు. అనంతరం కోర్టుకు తరలించే అవకాశంఉంది. 4 కేసుల్లో ఆయన దాఖలు చేసిన ముందస్తుబెయిల్ పిటిషన్లను కోర్టు కొట్టేయడంతో పోలీసులు అరెస్ట్ చేశారు.



## గుంతలో చిక్కుకున్న చిరుత పులి

అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలం లోని దేవనగరం సమీపంలో పులి సంచరించడంసంచలనం సృష్టించింది.పాత పేపర్ మిల్లు సమీపంలో గుంతలో చిరుత పులి చిక్కుకుని ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. విషయం తెలిసిన వెంటనే స్పందించిన అటవీ సిబ్బంది, చిరుత పులిని బంధించడానికి ప్రయత్నాలు ప్రారంభించారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

అగ్ని న్యూస్, మార్కాపురం: హత్య కేసులో వాదోపవాదాలు విన్న తర్వాత న్యాయమూర్తి , ముద్దాయి కి జీవిత ఖైదు విదించారు. వివరాల్లోకి వెళితే అర్ధవీడు మండలం, పాపినేనిపల్లి గ్రామానికి చెందిన ఆలమూరి రమణయ్య (39 )ను అదే గ్రామానికి చెందిన ముద్దాయి పోలేపల్లి శ్రీనివాసులు (29) హత్య చేశాడు. 2017 వ సంవత్సరం మార్చి 10న బందువుల కర్మకాండ సమయంలో బంధువులతో కలిసి ఆలమూరి రమణయ్య ఉండగా పోలేపల్లి శ్రీనివాసులు అతన్ని మద్యం త్రాగేందుకు డబ్బులు అడిగినట్లు అందుకు అతను డబ్బులు ఇవ్వలేదని రమణయ్యను కత్తితో బొడ్డు క్రింద పొడవగా అతనికి రక్తం గాయములు అయినట్లు పోలీసులు తెలిపారు. అక్కడ ఉన్న బంధువులు కలిసి అతనిని 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించిన ఘటనలో అర్ధవీడు పోలీస్ స్టేషన్ లో అప్పటి ఎస్సై జి. కోటయ్య కేసు నమోదు చేయగా అప్పటి మార్కాపురం సీఐ బి.శ్రీనివాసరావు దర్యాప్తు చేపట్టి నిందితుడుని అరెస్టు చేసి రిమాండుకు పంపించారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్. బాలు నాయక్ ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. పోలీస్ సిబ్బంది సాక్షులను కోర్ట్ లో సమయానుసారం హాజరు పరుస్తూ జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో పటిష్టమైన గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా సమర్థవంతంగా విచారణ నడిపి సరైన సాక్ష్యాధారాలతో నిందితుడుపై నేరనిరూపణ చేయడం తో మార్కాపురం 6వ అడిషనల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ కోర్టు జడ్జి యమ్.శుభవాణి నిందితునికి యావజ్జీవ ఖైదు, రూ. 1,000 జరిమానా విధించడం జరిగింది.సదరు కేసులో సరైన సాక్ష్యాధారాలు కోర్ట్ లో ప్రవేశపెట్టి సమర్థవంతంగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితుడు శిక్షించబడటంలో క్రియాశీలక పాత్ర పోషించిన అప్పటి మార్కాపురం సీఐ బి.శ్రీనివాసరావు, అప్పటి అర్ధవీడు ఎస్సై జి.కోటయ్య, కోర్టు లైజన్ హెడ్ కానిస్టేబుల్ ఐ.వి.శ్రీనివాసరావు,అర్ధవీడు పియస్ హెూమ్ గార్డ్ యం.నాగరాజు లను ప్రకాశం జిల్లా ఎస్పీ అభినందించారు.



# యాంటి డ్రగ్స్ డేలో భాగంగా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించిన ఎస్ఐ



అగ్ని న్యూస్,కొమరోలు:  మండలంలోని యాంటి డ్రగ్స్ డే కార్యక్రమాన్ని పురస్కరించుకుని శ్రీఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద కొమరోలు ఎస్సై మధుసూదన్ రావు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థుల చేత భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరంవిద్యార్థులకు ప్రజలకు మత్తుపదార్థాలు మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలానే ఆంజనేయస్వామి ఆలయం నాలుగు రోడ్ల కూడలి వద్ద విద్యార్థుల చేత ఎస్సై మధుసూదన్ రావు ప్రతిజ్ఞ చేయించారు మత్తు పదార్థాలకు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మత్తు పదార్థాలకు దూరంగా బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎస్ఐ మధుసూదన్ రావు విద్యార్థులకు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పోలీస్ స్టేషన్  రైటర్ సలీమ్, నాగేశ్వరరావు,పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్ కు వీడ్కోలు పలికిన డియల్డీఓ సాయికుమార్



అగ్ని న్యూస్,మార్కాపురం: జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ బదిలీ అయిన సందర్భంగా బుధవారం ఒంగోలు లో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. వీడ్కోలు సభలో మార్కాపురం డివిజనల్ అభివృద్ధి అధికారి సాయి కుమార్ కలెక్టర్ ని శాలువాతో సన్మానించి వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుకరించినారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)